## నిజాం చక్కర ఫ్యాక్టరీలను తెరిపించరు-వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు టెండరట

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి**

**పాపన్నపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** అమ్మకు మల్లిగాజులు తేలేనోడు చిన్నమ్మకు బంగారు గాజుల అన్నట్లుగా సిఎం కెసిఆర్ తీరుఉందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిజాం చక్కర కర్మాగారాలు తెరిపించని సిఎం ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు టెండర్లు వేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ఎన్నికల్లో మెదక్ నడిబొడ్డున జరిగిన సమావేశంలో సిఎం కెసిఆర్ నిజాం డక్కన్ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామి చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మెదక్ ఫ్యాక్టరీ తెరిపించేలా ఎమ్మెల్యే సిఎంపై ఒత్తిడి తేవాలని సూచించారు. తన హయాంలో అక్కన్నపేట-మెదక్ రైల్వే లైన్ విషయంలో అఖిలపక్షం నాయకుల సహకారంతో అప్పటి సిఎం రాజశేఖర్‌రెడ్డి దగ్గర పట్టుబట్టి కేంద్ర ప్రభుత్వానికి లేఖ ఇప్పించినట్లు గుర్తుచేశారు. రామాయంపేటను డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హామిచేసినా నేటికి అమలుకునోచుకోలేదని ఆరోపించారు. బిఆర్‌ఎస్ అతిరథులు చేసిన హామీలను ఇప్పటికైనా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.




## ఝురాసంగంలో శ్రీశతచండీ మహా యాగం

**-మంత్రి హరీష్‌రావును ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**జహీరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఝురాసంగం గ్రామంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి దక్షిణ కాశీగా భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో ఈ నెల 21, 22, 23 తారీఖులలో మండలంలోని ఏడాకులపల్లికి చెందిన నీట వెంకటేశం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ శత చండి మహా యాగం కార్యక్రమాలు హాజరుకావాలని వినతి చేస్తూ మంగళవారం మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రికను అందచేశారు. హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నీల వెంకటేశంలు చేరుకుని మంత్రికి ఆహ్వాన పత్రికలను అందచేశారు. ఉత్సవాలకు హాజరయ్యేందుకు మంత్రి తన్నీరు హరీష్‌రావు సానుకూలంగా స్పందించినట్లు నీల వెంకటేశం పేర్కొన్నారు.


రిలేదీక్షలకు మద్దతు పలుకుతున్న కాసాని వీరేశం

## రామాయంపేటను డివిజన్ కేంద్రం చేయాలి

**ముదిరాజ్ సంఘం జాతీయ యువత అధ్యక్షుడు వీరేశం**

**రామాయంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రామాయంపేటను వెంటనే డివిజన్ కేంద్రం చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ముదిరాజ్ సంఘం జాతీయ యువత అధ్యక్షుడు కాసాని వీరేశం హెచ్చరించారు. మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా రామాయంపేటకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. అలాగే రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధన సమితి శిబిరానికి చేరుకుని రిలే నిరాహారదీక్ష చేస్తున్న జేఏసీ నాయకులకు మద్దతు ఎమ్మెల్యే 15 రోజులలో డివిజన్ ప్రక్రియ మొదలు పెట్టాలని, లేని పక్షంలో తానే స్వయంగా పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని హెచ్చరించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు పదవులకు రాజీనామాలు చేసి రెవెన్యూ డివిజన్‌కు సహకరించాలని, లేనట్లయితే పట్టణంలో తిరగనివ్వమని పుట్టిరాజు హెచ్చరించారు. జేఏసీ నాయకురాలు పోచమ్మల అశ్విని మాట్లాడుతూ రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దోమకొండ యాదగిరి, వినయ్‌సాగర్, సుంకోజు దామోదర్, రెడ్డమైన నరేష్, సురేష్‌నాయక్, పోచమ్మల శ్రీనివాస్‌తో పాటు రామాయంపేట, నార్సింగి, నిజాంపేట మండలాల ముదిరాజ్ పెద్దలు, నాయిబ్రాహ్మణ సంఘం పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో డిసిసి అధ్యక్షుడు

**పాపన్నపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ముస్లింలు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి తిరుపతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందుదకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు తమ పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అల్లాను వేడుకున్నట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మెదక్ కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్‌రెడ్డి, డిసిసి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంతప్ప, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, నాయకులు నిటలాక్షప్ప, కలీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అభివృద్ధి పనులు బాగున్నాయి

**-మహారాష్ట్ర రైతుల బృందం కితాబు**

**వర్గల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు బాగున్నాయని మహారాష్ట్రకు చెందిన రైతులు కితాబిచ్చింది. మంగళవారం వర్గల్ మండలం సింగాయిపల్లి అడవి ప్రాంతాన్ని, సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, ఇక్కడి ముఖ్యమంత్రి కెసిఆర్ రూపొందించిన సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయని, ఇలాంటి పథకాలు దేశమంతా ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇక్కడి అభివృద్ధి సంక్షేమ పథకాలు మహారాష్ట్రలో రావాలని కెసిఆర్‌ను కోరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వైస్‌ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ గౌరారం సంగీత వేణుగోపాల్‌రావు, వార్డుసభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

### తెలంగాణ లాగా అన్ని ప్రాంతాలు అబివృద్ధి చెందాలి

**కొండపాక, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

తెలంగాణలో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయని ఇలాంటి పనులు దేశమంతట జరగాలంటే సీఎ కేసీర్ లాంటి నేత భారత దేశానికి అవసరమని మహారాష్ట్ర రైతుల బృందం సభ్యులు ప్రదీప్ సోలంకే, సునిల్ అంజి, జ్ఞానేశ్వర్ తేవా, దేవానంద్ ఆమ్లెట్‌లు వారి అభిప్రాయాన్ని వెంల్లడించారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికను మహరాష్ట్ర నుండి వచ్చిన రైతుల బృందం పరిశీలించిందన్నారు. మహరాష్ట్ర రైతుల బృందానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను చూపుతు వాటి గురించి వివరించారు. కుకునూరుపల్లి మండల పరిధిలో నిర్మించిన మల్లన్న సాగర్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కంటి వెలుగు కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్రలో కుడా అమలు చేయాలని వారు ఆశించారు. అనంతరం ఎఫ్‌డిసి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశమంతట అమలు కావాలంటే బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన సూచించారు. రానున్న కాలంలో మత తత్వపార్టీలు మట్టికొట్టిక పోవడం ఖాయమన్నారు. అనంతరం మహత్మ జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొల సద్గుణ, మండల రైతు బందు సమితి కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, ఎంపిటిసి భూములు గౌడ్ ఆధ్వర్యంలో రైతుల బృందానికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బొబ్బాయిపల్లి సర్పంచ్ కొల శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శంకర్, నాగరాజు, స్వామి, మాజీ సర్పంచ్ అయిలం యాదవ్, వార్డు సభ్యులు రాజు, సంపత్, కర్ణాకర్, ఐలయ్య, నాయకులు నరేందర్, నవీన్, శ్రీకాంత్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

# 'కంటివెలుగు'తో కోటి మందికి కంటి పరీక్షలు

**సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**

**సంగారెడ్డి జడ్పీ సమావేశంలో మంత్రి హరీష్‌రావు**


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు, హాజరైన అధికారులు,ప్రజాప్రతినిధులు

**సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**

కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు వెల్లడించారు. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కంటివెలుగు కేంద్రాల నిర్వహణను స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రభుత్వ సదుపాయాలు,ప్రజలకు అందుతున్నాయా లేదో తెలుసుకోవాలన్నారు. సిపిఆర్‌పై అందరూ అవగహన కలిగి ఉండాలన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని ఆరువందల పడకలకు పెంచడం జరిగిందని, పటాన్‌చెరువు ఆసుపత్రిని మూడువందలకు, నారాయణ ఖేడ్‌ను రెండు వందలు, జోగిపేట ఆసుపత్రిని వంద పడకలకు, సదాశివపేట అసుపత్రిని యాభై పడకలకు పెంచడం జరిగిందని చెప్పారు. మహిళలకు ప్రత్యేకంగా రాష్ట్రంలో వంద ఆరోగ్య మహిళా కేంద్రాలను మహిళ దినోత్సవం సందర్భంగా ప్రారంభించామని తెలిపారు. ఇందులో మహిళా సిబ్బందే ఉండారని, ప్రతిమంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు 30 శాతం ఉండగా, ప్రస్తుతం 85 శాతానికి చేరాయని అన్నారు. యాసంగి పరికొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఆవసరమైనచోట ఆదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. వనగండ్ల వల్ల పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం సహయం అందేలా చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగవద్దని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పంట నష్టం ఎకరాకు పదివేలు ఇవ్వడం జరుగుతుందని మంత్రి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరివల్ల రాష్ట్రానికి రావలసిన 30 వేల కోట్లు నిలిచిపోయాయని మంత్రి తెలిపారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన 1350 కోట్లు విడుదల చేయకుండా నిలిపివేశారని చెప్పారు. విషన్ భగీరథ పథకానికి సంబందించి 13 వేల కోట్లు నిలిపివేశారని అన్నారు. రైతులకు చెల్లించిన కల్లాల డబ్బులు తిరిగి కట్టించుకున్నారన్నారు. యాసంగి పంటకు విద్యుత్ వినియోగం పెరగడంతో రూ. 20 నుండి రూ. 30 చెల్లించి కొనుగోలు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి సింగూరు నీరు తరలించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. రెండో విడత గొర్రెల పంపిణీకి సబంధించి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని త్వరలో లాటరీ పద్దతిలో అందజేస్తామని కలెక్టర్ ఎ.శరత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు యూనిట్లను కొనుగోలు చేసి ఎమ్మెల్యే క్యాంపుకు వచ్చిన తర్వాత నిర్ధారించి లబ్ధిదారులకు పంపిణీ చేపడతామని తెలిపారు. సంగారెడ్డి, కంది మండలాల్లోని ప్రభుత్వ భూములకు కొందరు అక్రమ పద్దతిలో ఆక్రమించుకుంటున్నారని సంగారెడ్డి జడ్పీటిసి సునీతామనోహర్‌గౌడ్ ఆరోపించారు. 99 సంవత్సరాల లీజు పేరుతో ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. సంగారెడ్డి సమీపంలోని ఎస్‌ఎస్‌ఎం వెంచర్‌పై జాయింట్ సర్వే చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేపట్టలేదని కో ఆప్షన్ సభ్యులు ముస్తఫా ఆరోపించారు. వెంచర్ వారు కాలువను, ప్రభుత్వభూమిని ఆక్రమించారని, ఇందుకు కొందరు అధికారుల సహకారం ఉండొచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. అందోల్ నియోజరవర్గంలోని బిహెచ్ పరిశ్రమ,బీరు కంపెనీలు వ్యర్థాలను మంజీర నదిలోకి వదులుతున్నాయని పిసిబి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ కోరారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి, కలెక్టర్ ఎ.శరత్, ఎం.పి.బిబిపాటిల్, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, మాణిక్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి,రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, సిఇఒ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని లేనిపక్షంలో రాష్ట్రంకు రావలసిన 30 వేల కోట్లు నిలివేయడాన్ని, బిఆర్‌జిఎఫ్ నిధులు 1350 కోట్లు నిలిపివేసినందుకు, కల్లాల నిధులు తిరిగి కట్టించుకున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీంగా తీర్మానం చేసింది. సమావేశం సందర్భంగా వైద్యాధికారులు సిపిఆర్‌పై ప్రజాప్రతినిధులకు అవగహన కల్పించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

## నెలరోజుల్లో గౌరవెల్లి ప్రాజెక్టులోకి గోదావరి జలాలు

**-ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**

**హుస్నాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బిజెపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వెనుకబడిన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పటివరకు రైతుబీమా కింద 638 మందికి, రైతుబంధు కింద 66,800 మంది రైతులకు వారి అకౌంట్‌లో రూ. 520కోట్లు జమచేశామన్నారు. ఇక పేదింటి ఆడబిడ్డల పెళ్లిల్లకు 100కోట్లు, 48వేలమందికి ఆసరా పెన్షన్లు అందజేయడంతో పాటు గడిచిన ఎనిమిదేండ్లలో నియోజకవర్గంలో 14 సబ్‌స్టేషన్లు మంజూరు చేసుకుని, చదువులో ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుకున్నామన్నారు. ఇక నియోజకవర్గాన్ని సస్యశ్యామలంచేసేందుకు నిర్మించుకుంటున్న గౌరవెల్లి ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన ఏ ఒక్కరికి అన్యాయం జరగలేదని ఆయన స్పష్టం చేశారు.తమకు రావాల్సిన పూర్తి పరిహారాన్ని ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్యాకేజీలు ఇవ్వడంతో పాటు సిడిపి నిధులతో ఆర్ అండ్ ఆర్ కాలనీని సైతం ఏర్పాటుచేసుకుని వారికి అక్కడా కావాల్సిన మౌలిక వసతులు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవి రమాదేవి,భాగ్యరెడ్డి,గోవింద రవి,బొజ్జ హరీష్‌తో పాటు యువజన విద్యార్థి సంఘం నాయకులు కామిరెడ్డి క్రాంతి,గందె చిరంజీవి,రమేష్‌నాయక్ పాల్గొన్నారు.


ఎంపిడిఓ మార్టిన్ లూథర్ సమక్షంలో ఎంపిపిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జ్యోతి సురేశ్‌నాయక్

## నర్సాపూర్ ఎంపిపిగా తిరిగి బాధ్యతలు చేపట్టిన జ్యోతిసురేశ్‌నాయక్

**నర్సాపూర్, ఏప్రిల్ 11.ప్రభాతవార్త:** ఎంపిపిగా జ్యోతి సురేశ్‌నాయక్ తిరిగి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మార్టిన్ లూథర్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. జ్యోతి సురేశ్‌నాయక్ అహ్మద్‌నగర్ ఎంపిటిసీగా పోటిచేసిన సమయంలో ఆమె జన్మదిన తేదీని తప్పుడు ధృవపత్రాలు సమర్పించి ఎన్నికల్లో పోటీచేసి గెలిచి ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిందని ఆరోపిస్తు చిప్పల్‌తుర్తి ఎంపిటిసీ సంధ్యారాణి,జక్కపల్లి సర్పంచ్ వెంకటలక్ష్మి లు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన విషయం తెల్సిందే. అయితే అధికారులు విచారణ చేపట్టి తప్పుడు ధృవపత్రాలతో గెలుపొందిందని అధికారుల ధృవీకరించారు. ఈ నేపధ్యంలో మార్చి 2వ తేదీన ఆమెను కలెక్టర్ సస్పెండ్ చేశారు. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది.విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆమెను మళ్లీ ఎంపిపిగా కొనసాగించాలని స్టే మంజూరుచేసింది. దీంతో కలెక్టర్ ఆదేశాలమేరకు మంగళవారం ఆమె పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ పై స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్‌లు కక్షగట్టి గిరిజన మహిళా అని చూడకుండా జ్యోతి సురేశ్‌నాయక్ పైచర్యలు తీసుకోవాలని అధికారుల పై వత్తిడి తెచ్చి అనర్హత వేటు వేయించారని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, నాయకులు శ్రీనివాస్‌గుప్త, పట్టణ కాంగ్రెసన అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, నాయకులు రుస్తుంపేట అశోక్, సర్పంచ్ విజయబాస్కర్‌రాజు నాయకులు రాధాకృష్ణగౌడ్, శ్రీశైలంయాదవ్, దేవిసింగ్, ఉదయ్,అజ్మత్, రశీద్,రామాగౌడ్, మల్లేష్‌యాదవ్, ఎస్. నర్సింగరావు, నరేశ్‌కుమార్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మణిదీప్,యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.


అక్రమ నిర్మానాన్ని కూలుస్తున్న మున్సిపల్ సిబ్బంది

## అక్రమ నిర్మాణాలు చేపడితే ఊరుకోం

**కమిషనర్ రాజమల్లయ్య**

**హుస్నాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** పట్టణంలోని సర్వేనం 644, 645లలో కొత్తచెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా స్థానిక నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్టీ నాయకులతో కలసి సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌కు ఫిర్యాదుచేయడంతో వెంటనే స్పందించిన ఆయన హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య,తహశీల్దార్ గియాస్‌ఉన్నిసా బేగం, ఎస్ఐ తోట మహేష్‌లను ఆదేశించిన అధికారులు మంగళవారం ఉదయమే అక్రమంగా నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని చేరుకుని నిర్మాణాన్ని మున్సిపల్ సిబ్బందితో కూల్చి వేయించారు.ఈ సందర్భంగా కమిషనర్ రాజమల్లయ్య మాట్లాడుతూ పట్టణంలో అనుమతి లేకుండా ఎవరు నిర్మాణాలు చేపట్టినా చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.నిర్మాణం చేసుకోవాల్సిన వారు కచ్చితంగా అనుమతి తీసుకోవాలన్నారు.

## ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

ఒక వృద్ధుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రామాయం పేట మున్సిపాలిటీ పరిధిలోని గొలిపర్తి గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన తాటిస్వామి(75) భార్య రెండు సంవత్సరాల క్రితం కరోనాతో మృతి చెందింది. అప్పటి నుంచి ఒంటరితనంతో బాధపడుతూ, మానసికంగా కృంగిపోయి బుధవారం ఉదయం పొలంలో మామిడిచెట్లుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి కొడుకు చంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**మనస్థాపంతో మరో వృద్ధుడు...**

**కొల్చారం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మనస్థాపంతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం ఆలస్యంగా చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...అప్పాజీపల్లి గ్రామానికి చెందిన రాజబొయిన శేఖర్,(58) మృతునికి నలుగురు కుమారులు, ఒక కూరుతు ఉన్నారు. అయితే మృతుని భార్య దుర్గమ్మ కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించింది. మృతునికి నలుగురు కుమారులు, కూతురు ఉన్నప్పటికి కొన్ని సంవత్సరాలుగా తనను ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో మనస్థాపంతో శేఖర్ మంగళవారం తెల్లవారుజామున ఊరు చివరలోని చింతచెట్టుకు ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**కుటుంబ కలహాలతో వివాహిత...**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

భర్తతో గొడవపడి ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రామాయంపేట మున్సిపాలిటీలో 8వ వార్డులో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన బల్ల శ్రీనివాస్ భార్య బల్లలత మంగళవారం భర్తతో గొడవపడి, క్షణికావేశంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో జూనియర్ డాక్టర్ మృతి

**కొండపాక, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కారు కల్వర్టును ఢీకొట్టి హౌస్ సర్జన్ నూతక్కి నిఖిల్ మృతి చెందిన సంఘటన కొండపాక శివారులోని రాజీవ్ రహదారిపై గాయత్రి టెంపుల్ ముందు మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాలు. మెడ్చల్ జిల్లా బాచుపల్లికి చెందిన నూతక్కి నిఖిల్ (23). కరీంనగర్‌లోని చటిమెడ అనందరావు మెడికల్ కళాశాలలో గత సంవత్సరం నుండి జూనియర్ డాక్టర్ హౌస్ సర్జన్‌గా పని చేస్తున్నడని తెలిపారు. ఈ రోజు ఉదయం బాచుపల్లి నుండి కాలేజికి కారులో బయలుదేరి వెళ్తుండగా కొండపాక శివారులోని గాయత్రి టెంపుల్ వద్దకు రాగానే కారు అదుపు తప్పి పక్కనే ఉన్న కల్వర్టును బలంగా ఢీ కొట్టడంతో తలకు, కాళ్ళకు తీవ్ర గాయాలై కారులో ఉన్న హౌస్ సర్జన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి నూతక్కి శశికర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించామన్నారు.

# పూలే ఆశయాల సాధనకు కృషి చేద్దాం

**సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సమాన హక్కులు చదువు ద్వారానే సాధ్యమని జ్యోతిరావు పూలే భావించి జీవితాంతం అణిచివేతకు గురైన వర్గాలవారికి విద్యను అందించటానికి ఆయన చేసిన పోరాటం మరవలేనిదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మహాత్మా జ్యోతి భాపూలే 197వ జయంతి సందర్భంగా మంగళవా రం పట్టణంలోని పాత బస్టాండులోగల ఆయన విగ్రహానికి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విపంచి కళానిలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలకు, బాలికలకు విద్యా ప్రాముఖ్యతను గుర్తించి భార్య సావిత్రి బాయిపూలేకు చదువు చెప్పి ఆమె ద్వారా మహిళలకు చెప్పించి ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పూలే దంపతులు జీవితాంతం కృషి చేశారని చెప్పారు. వారి ఆశయంతో సిఎం కెసిఆర్ సామాజిక, విద్య పథకాలను రూపకల్పన చేసి అమలుచేస్తున్నారని తెలిపారు. మహనీయుల పోరాటాల చరిత్ర పిల్లలకు తెలియలన్నారు. పూలే అశయాల సాధనకు అందరం కృషి చేద్దామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, జడ్పీటిసి కొండల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, బిసి సంఘాల నాయకులు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బిసి అభివృద్ధి అధికారి మురళి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్, బిఆర్‌ఎస్ నాయకులు బిసి, ఎస్సీ, ప్రజా సంఘాల నాయకులు సాకి అనంద్, ఎల్లయ్య, మల్లయ్య, కాటం శోభరాఘురామ్, చింతల మల్లేశం, ప్రభాకర్‌వర్మ, బాలలింగం, శంకర్, అరుణ్, కనకయ్య, రాములు, నర్సింలు, నరేందర్, మురళి, భీమసేన పాల్గొన్నారు.

**గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే : సీపీ శ్వేత**

మహాత్మాజ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిన గొప్ప సంఘసంస్కర్త అని సీపీ శ్వేత అన్నారు. జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా సీపీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహాత్మాజ్యోతిబా పూలే ఎందరికో అదర్శమన్నారు. అణచివేతకు వివక్షతలకుగురైన బడుగు, బలహీన వర్గాలలో అత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కోసక కృషి చేసిన మహనీయుడు అన్నారు. దేశం గరిృంచే గొప్ప మహనీయుల్లో పూలే ఒకరన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సందెపోగు మహేందర్, చల్లా దేవరెడ్డి, ఫణీందర్, రవీందర్‌రాజు, రఘుపతిరెడ్డి, బిక్షపతి, భానుప్రకాష్, రవికుమార్, కృష్ణ, జానకీరామ్‌రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.


పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కలెక్టర్


సీపీ కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న సీపీ, పోలీసు అధికారులు




పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మేయర్ నీలాగోపాల్ రెడ్డి, పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్




అడ్డగుట్టలో పూలేకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, జ్యోతిరావు పూల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దళిత నాయకులు

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**రాజీవ్ గాంధీనగర్‌లో జ్యోతిరావు పూలే జయంతి**

**నిజాంపేట్..** మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 16వ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి మంగళవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకకులు వాణి, వీరేష్, జగదీష్‌యాదవ్, నరేష్, ప్రవీణ్‌గౌడ్, రాము, ఖాదరయ్య, ఏసు, సాయిలు, విక్రమ్, రజితరెడ్డి, పూజారి, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణు, హరీష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**పూలే సేవలు మరువలేనివి : లింగాని ప్రసన్న**

**అడ్డగుట్ట..** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరువలేవని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని అడ్డగుట్టలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, శ్రీను, నర్సింగ్, గౌస్, అమర్, వద్లూరి రవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

**కొంపల్లి మున్సిపాలిటీలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**కొంపల్లి..** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలోని కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి చైర్మన్ సన్న శ్రీశైలంయాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కమిషనర్ శ్రీహరి, డీఈ చిరంజీవులు, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**దళిత నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని బాబు జగ్జీవన్‌రామ్, డా.బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చూపిన బాటలో అంబేద్కర్ నడిచారని, అదే విధంగా మహనీయుల ఆశయాలను సాధించడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు విజయభాస్కరరావు, దేవయ్య, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, రవి, యాదగిరి, నర్సింహులు, భిక్షపతి, సాంబ, రంగరావు ప్రసాద్, ఎస్తేరు, రాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

**చిక్కడపల్లి..** మహాత్మజ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల చౌరస్తాలో ముషీరాబాద్ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.అంజియాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్ కుమార్‌యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, నేతలు డిజే.రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆనంద్‌యాదవ్, గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారన్నారు.

**కూకట్‌పల్లి బిజెపి కార్యాలయంలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి**

**కూకట్‌పల్లి..** మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు అనంత నాగరాజు, ఓబిసి అధ్యక్షుడు దిలీప్ కుమార్‌ల అధ్యక్షతన పులే జన్మదిన వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్ధనపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త, మహిళల యొక్క హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడని



జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి శ్రేణులు

అన్నారు. సమాజం కోసం పనిచేస్తూ అణగారిన వర్గాల ఎన్నంటి ఉంటూ వారి యొక్క గెలుపుకు తోడుగా ఉంటూ వారికోసం ఎన్నో త్యాగాలు చేసినటువంటి మహనీయుడని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రావు, పద్మారావు, రాజేశ్వరరావు, పద్మయ్య, చౌదరి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మపూలే జయంతి వేడుకలు**

**చిక్కడపల్లి..** గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సభ మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ముడారపు రాకేశ్‌కుమార్, నేతలు ముఠానరేశ్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, గుండు జగదీశ్, పిఎస్.శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్ గుప్త, రవిశంకర్ గుప్త, రాజ్‌మోహన్, ముచ్చకుర్తి ప్రభాకర్, గాలి వెంకటేశ్, దేవయ్య, షేక్ జహంగీర్, ఇస్తారివిఠల్, గడ్డమీది శ్రీనివాస్, పి.సుధాకర్, ఎండి.గౌస్, ఎస్టీ.ప్రేమ్, హెచ్.హనుమంతు, పి.రాజ్‌కుమార్, అజయ్, టి.యాదగిరి, యాసీన్‌ఆలి, చలపతి, గణేష్, చందు, పి.సత్యనారాయణ, డ్రైవర్ యాదగిరి, తుడుం లక్ష్మి, ముచ్చకుర్తి ప్రభాకర్, రూప, రమా పాల్గొన్నారు.

**యూసుఫ్‌గూడ..** సమాజంలో సమానత్వం తీసుకురావడానికి చదువు ఒక్కటే మార్గం అనీ నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే దేశంలో అక్షరాస్యతను పెంచేందుకు తన భార్యకు అక్షరాలు నేర్పించి మొదటి మహిళ ఉపాధ్యాయురాలిని చేశారని మేడ్చల్ జిల్లా బిజెపి ఓబిసి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ అన్నారు. మంగళవారం గాయత్రినగర్‌లో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతిఒక్కరు మహాత్మా జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకుని నవసమాజ నిర్మాణానికి కృషిచేయాలన్నారు. అందరికి విద్య అందించేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ బిజేపి అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి బొంతు హరికృష్ణ, ఉపాధ్యక్షులు శ్రావణ్, కోశాధికారి సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.

**పూలే ఆశయ సాధనకు మనమంతా నడుం బిగించాలి : అంజన్ కుమార్**

**నార్సింగి..** బీసీ కులాల ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతీరావ్ పూలే ఆశయ సాధనకు మనమంతా నడుం బిగించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు అంజన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డిలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త, బడుగుల అభ్యున్నతికై పరితపించిన యోధుడు పూలే అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యంను ఎదురించి అనేక ఉద్యమాలు చేసి అణగారిన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యత కోసం పూలే చేసిన పోరాటాలు అనితర సాధ్యమన్నారు. అణగారిన వర్గాల బిడ్డలకు, మహిళలకు అక్షరాలు దిద్దించిన మహాత్ముడు పూలే అన్నారు. చదువుతోనే అణగారిన వర్గాల ప్రజల్లో చైతన్యం వస్తుందని భావించిన పూలే పెద్ద ఎత్తున పాఠశాలలను ప్రారంభించి విద్యాబుద్దులు నేర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్, చిలుకూరి బీరప్ప, యువమోర్చా నాయకులు రవికాంత్‌రెడ్డి, నాగేషన, శివరాజ్, బుచ్చిరెడ్డి, గణేష్, శంకరప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా గాయత్రి నగర్‌లలో నివాళులు అర్పిస్తున్న మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి ఓబిసి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, నార్సింగిలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న బిజేపీ నాయకులు

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోండి : వడ్డేపల్లి



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న రాజేశ్వరారవు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 30 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచు కోవాలని టిటిడి బోర్డు అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మంగళవారం 5వ రోజు ఫతేనగర్‌లో ఏర్పాటు చేసిన క్యాంప్‌ను వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వైద్య పరీక్షలు కూడా చేయించుకున్నారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ ఉచిత వైద్య క్యాంపులు ఏర్పాటు చేయించామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 30 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీకల్లు ఘటనపై విచారణ జరిపించాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత సాయిబాబా

ధర్నాచౌక్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: కల్తీ కల్లు తాగి, ముగ్గురు మృతి చెందటం బాధాకరమని, ఈ ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీకల్లు తాగి ఆసుపత్రి పాలవుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోందని, గత నాలుగు రోజులలోనే 33 మంది కల్తీకల్లు వల్ల ఆసుపత్రి పాలయ్యారని, వారి పరిస్థితి విషమంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్య దర్శి పి.బాలరాజ్‌గౌడ్, నాయకులు ప్రవీణ్, పెద్దోజు రవీంద్రాచారి, జి.యాదగిరి రావు, కట్టరాములు, ఆర్.భాస్కర్, ఓ.వెంకటేష్, కే.చిరంజీవి, రాహుల్‌యాదవ్, సుధాకర్, రవిగౌడ్, సత్యనారాయణ, జోగిందర్‌సింగ్, చంద్రమోహన్‌గౌడ్, భానుప్రకాష్, మజ్జి యాదగిరి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో శానిటేషన్ సమస్యలపై జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ జీవనం గడపాలని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. మంగళవారం వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో వివిద శాఖల అధికారులతో కలిసి శానిటేషన్ వందరోజుల ప్రోగ్రాంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ పరిదిలోని బస్తీల కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా ఆటోలలో వేయాలని రొడ్లపైన పడవేయవద్దని తెలిపారు. జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది ప్రతివార్డుకు వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. అదేవిధంగా వీధులల్లో ఉన్న కుక్కలని పిల్లలకు పెద్దవాళ్ళకు ఎటువంటి హానీ చేయకుండా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటాలని ప్రతి అపార్డుమెంటు వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, పర్వత్‌నగర్ అధ్యక్షులు జాహెద్ షరీఫ్, రామారావునగర్ అధ్యక్షులు నాగుల సత్యం, రోనంకి జగన్నాధం, యోగిరాజు స్వామి, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి

నాంపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : హైదరాబాద్ (నాంపల్లి) జీఆర్‌పి పరిధిలోని బోరబండ హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలుఢీకొని ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ నరసింహారావు కథనం ప్రకారం.. ఈరోజు మంగళవారం ఉదయం 7.30గంటల సమయంలో బోరబండ హైటెకిసిటీ స్టేషన్ల మధ్య కిలోమీటరు నంబరు 171/14-16 వద్ద డౌన్‌లైన్‌లో వేగంగా వస్తున్న రైలును గమనించకుండ వెళుతున్న వ్యక్తిని రైలుఢీకొని తెలకు, కాళ్లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 45-50 సంవత్సరాలు. ఎత్తు 5.5 అడుగులు, గుడ్రనిముఖం. మృతుడు తెల్లరంగు నీలంచుక్కల ఫుల్‌హ్యాండ్ షర్టు, చాక్లెట్ కలర్ బనియన్, ఫుల్‌డ్రాయర్, నల్లరంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి శవానికి పంచనామా అనంతరం కేసునమోదు చేసి, ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాలకు జీఆర్‌పి హైదరాబాద్ పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ నరసింహారావు సెల్ నంబరు 9000394635లో గానీ సంప్రదించవచ్చును.

## గోవుల సంరక్షణ కోసం గుజరాత్‌లో ఎగ్జిబిషన్

సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: రోజురోజుకు అంతరించిపోతున్న గోవుల సంరక్షణ కోసం మే 24వ తేదీ నుంచి 28 వరకు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో గ్లోబల్ కాన్ఫడరేషన్ ఆఫ్ కౌ బేస్ట్ ఇండస్ట్రీస్ (జిసిసిఐ) ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిసిసిఐ తెలిపింది. ఈ ప్రదర్శనను 24వ తేదీన కేంద్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి పర్షోత్తం రూపాలా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపాటిల్, ఆ రాష్ట్ర గవర్నర్ త్రివేది ప్రారంభిస్తారని ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు అమితాబ్ భట్నాగర్, జస్మత్ పటేల్, జస్రాజ్‌శ్రీమాలి తదితరులు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు గోవుల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరే 300 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని, అంతేకాకుండా గోవుల నుంచి సంక్రమించే పేడ, గ్యాస్ తదితర అంశాలపై నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ నెల 15వ తేదీన ఫ్యాప్సి భవన్‌లో గోవులకు సంబంధించి ప్రదర్శన నిర్వహిస్తున్నామని చెప్పారు.

**పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : రాంమోహన్**

అడ్డగుట్ట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: అంటరాని తనం, కుల వ్యవస్త నిర్మూలన కోసం మహాత్మజ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతిని పుర స్కరించుకొని మంగళవారం డిపో ఆవరణలో నిర్వహించిన వేడుకలు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

## జ్యోతిబాపూలే 150 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

**వేముల రామకృష్ణ**



వేముల రామకృష్ణను సన్మానిస్తున్న డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు

నాంపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సమాజంలో పాతుకుపోయిన మూడనమ్మకాలకు వ్యతిరేకంగా, మహిళలకు సమానత్వం కోసం పోరాడిన మహోన్నతవ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే, ఆయన భార్య సావిత్రి బాయి పూలేలని, వారి సిద్ధాంతాలు, ఆశయాలు, జీవిత చరిత్ర భావితరాలకు అందించడానికిగాను పూలే 150 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవ కమిటీ వైస్‌ఛైర్మన్ వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరుతూ నగరంలో రెండు ఎకరాలలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఏప్రిల్ 14న బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను గురువుగా భావించే పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలకు హాజరైన తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు వేముల రామకృష్ణను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి, పూలే విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానని భరోసానిచ్చారు.

## టీఎస్పీఎస్సి పేపర్ లీక్ స్కాంకు వ్యతిరేకంగా గళం విప్పిన మన్మధకు భగవద్గీత బహూకరణ

కూకట్‌పల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కామ్‌కు వ్యతిరేకంగా గళం వినిపించినందుకు, అరెస్టు చేసి 16రోజుల పాటు చంచల్ గూడ జైల్‌లో ఉన్న 14మంది బిజెవైఎం నాయకులలో ఒకరైన కూకట్‌పల్లి డివిజన్‌లోని సంగీత్‌నగర్‌లో నివాసముంటున్న మన్మధ అని విషయం తెలుసుకుని టిటిడి బోర్డు అడ్వైజర్ కమిటీ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జరిగిన సంఘటన గురించి మొత్తం వివరాలు తెలుసుకుని మన్మధ ధైర్యానికి సాహసానికి వ్యతిరేక గళం విప్పి ప్రశ్నించినందుకు ప్రశంసించి భగవద్గీత పుస్తకాన్ని బహుమతిగా అందించి సన్మానించారు.

## కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి

**కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ**



కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ

దుండిగల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో భాగంగా కేసిఆర్ ప్రభుత్వం కంటివెలుగును ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నవారికి కళ్ళఅద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సాయియాదవ్, ఫాక్స్‌డైరెక్టర్ అర్కల జీతయ్య, నాయకులు సత్తయ్య, వెంకటేష్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరాఠాబస్తీలో పర్యటించిన కార్పొరేటర్, అధికారులు



అడ్డగుట్ట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్, హౌజింగ్ అధికారులు మంగళవారం తుకారంగేట్‌లోని మరాఠా బస్తీని సందర్శించారు. మరాఠాబస్తీలో నూతనంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అడ్డగుట్ట కార్పొరేటర్, అధికారులను ఆదేశించారు. దీంతో బస్తీని పూర్తిస్థాయిలో పరిశీలించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఈ కార్యాక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, హౌజింగ్ ఈఈ దాస్, డీఈ గంగాధర్‌తో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామికి
# అరకిలో బంగారు కిరీటాలు

**ఈనెల 13న బహుకరించనున్న ప్రకాష్ ముదిరాజ్**



యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామికి బహుకరించేందుకు ప్రకాష్‌ముదిరాజ్ తయారుచేయించిన బంగారు కిరీటాలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : యాదాద్రి నరసింహస్వామి ఆలయానికి నగరానికి చెందిన భక్తుడు అర కేజీ బంగారంతో చేసిన కిరీటాన్ని బహూకరించారు. చంపాపేటకు చెందిన మాచమోని ప్రకాష్ ముదిరాజ్ దంపతులు తమ కుటుంబ ఇష్టదైవం అయిన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి సుమారు 31 లక్షల విలువచేసే బంగారు కిరీటాలను, అరకేజీ వెండితో రూపొందించిన పల్లెంను ఈనెల 13వ తేదీన గురువారం బహుకరించనున్నట్లు తెలిపారు. తాను 35 ఏళ్ల వివాహ వేడుకల సందర్భంగా ఈ ఆభరణాలను ఆలయానికి అందించాలని భావించామని ప్రకాష్ ముదిరాజ్ చెప్పారు. ప్రకాష్ ముదిరాజ్ తెలుగుదేశంలో క్రియాశీలక నాయకుడు, తమ కుటుంబానికి ఎంతో అవినావ బంధం కలిగిన యాదగిరిగుట్ట 'యాదాద్రి'గా పరిణామం చెందన తర్వాత తమకు ఈ స్వామి, అమ్మవారి కిటీటాలను రూపొందించి అందించాలనే తలంపు రావడం యాదృచ్ఛికం అని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన గెల్వయ్యను అభినందించిన మంత్రి కెటిఆర్



బిఆర్ఎస్‌లో చేరిన గెల్వయ్యను అభినందిస్తున్న మంత్రి కెటిఆర్, చిత్రంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఇటీవల బిఆర్ఎస్‌లో చేరిన సీనియర్ వామపక్ష నాయకుడు పులిజాల గెల్వయ్యను మంత్రి కెటిఆర్ అభినందించారు. మంగళవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డితో కలిసి గెల్వయ్య మంత్రి కెటిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి గెల్వయ్య పుష్పగుచ్చాన్ని అందించారు. బిఆర్ఎస్‌లో గెల్వయ్య సేవలను వినియోగించుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. కాగా గెల్వయ్య సుదీర్ఘకాలం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా, నగర అధ్యక్ష కార్యదర్శిగా, సిపిఎం పార్టీలో కీలకనేతగా పనిచేసిన గెల్వయ్య ఆ తర్వాత సిపిఐ లో చేరారు. ఆపార్టీలో కూడా కార్మికుల పక్షాన, పేద ప్రజల పక్షాన పలు ఉద్యమాలు నిర్వహించి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా ఎదిగారు. అనంతరం ఆపార్టీ నుంచి బయటకు వచ్చి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ తెలంగాణ ఏర్పాటు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆపార్టీలు కలిసివచ్చేలా ప్రయత్నించాడు. పేద మధ్య తరగతి ప్రజలలో గెల్వయ్యకు మంచి పట్టుంది.

**పూలే ఆశయ సాధన దిశగా ప్రభుత్వం కృషి : డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్

తార్నాక, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు. లాలాపేట్ ప్రధాన రోడ్డులో పూలే జయంతి వేడుకల్లో వారు పాల్గొని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునిల్ ముదిరాజ్, నాగేశ్వర్ గౌడ్, ఎర్ర నాగు, వంజరి వెంకటేష్, చింతల కృష్ణస్వామి, శ్రీను, మంత్రి వినోద్, అనసూయ, విజయ, మనెమ్మ, జాల్ల బాబు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నదీతారలలో మా నడక సంపుటి ఆవిష్కరణ

**హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి**





చిక్కడపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: అంతర్జాతీయ నదీతారలలో మా నడక సంపుటిలో నర్మదారెడ్డి భాష శైలి ఆసక్తికరంగా ఆద్యంతం చదివిస్తుందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో మానస ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి రఘుశ్రీ, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ పర్యాటక రచయిత్రి డాక్టర్ నర్మదారెడ్డి రచించిన 'అంతర్జాతీయ నదీ తీరాలలో మా నడక' గ్రంథావిష్కరణ, అంకితోత్సవ సభ సుప్రసిద్ద కవి, విశ్రాంత ఐఏఎస్ అధికారి వాడ్రేవు చినవీరభద్రుడు అధ్యక్షతన జరిగింది. గ్రంథాన్ని ఆవిష్కరించిన అనంతరం రమణాచారి మాట్లాడుతూ నర్మద తన సహచరుడు ఇంద్రారెడ్డితో కలిసి 150 దేశాలు పర్యటించి వారి అనుభవాలు ఆకట్టుకునే విధంగా రాశారన్నారు. వాడ్రేవు చినవీరభద్రుడు మాట్లాడుతూ ప్రపంచంలోని ఏడు నదీ తీరాల విశేషాలు తెలుగు వారికి పరిచయం చేసిన నర్మద జాతికి గొప్ప సేవ చేశారని అన్నారు. ప్రాత్రికేయుడు జయసూర్య సంపుటిని విశ్లేషించారు. కార్యక్రమంలో నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బి.రామచంద్రరావు పాల్గొన్నారు.



మర్కుక్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

## పల్లెపల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

**మర్కుక్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పల్లెపల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమ వాల్‌పోస్టర్లను మంగళవారం మండలకేంద్రం మర్కుక్‌లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడు పత్తి మహేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి నరేంద్రలు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓబిసి మోర్చా అధ్యక్షతన గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. బిజెపి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు సిఎం కెసిఆర్ చేస్తున్న అన్యాయాలను, మోసాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్‌సింగ్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుతోనే మంచి భవిష్యత్తు : కౌన్సిలర్



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కౌన్సిలర్ పున్న లావణ్యసది

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఉన్నత చదువులతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని కౌన్సిలర్ పున్న లావణ్య సది అన్నారు. మంగళవారం పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిప్రైమరీ స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం లోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఎంచుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు సమస్యలపై పోరాటం చేస్తున్న 33 జిల్లాలకు చెందిన అభ్యర్థులు మంగళవారం జిల్లా కేంద్రంలో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో డైరెక్టర్ అరోషికరెడ్డిని కలిశారు. తెలంగాణ పోలీసు బోర్డుపై పోరాటం చేస్తున్న అభ్యర్థులకు తన వంతు సహాయంగా రూ. 3 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫౌండేషన్ పేద రైతులకు, కౌలు రైతులకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ సర్కారు యువతను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలకు నష్టపోయిన నిరుద్యోగ యువతకు ప్రజాసంఘాలు, పార్టీల నాయకులు అండగా నిలువాలన్నారు. పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు సమస్యలపై పోరాటం చేస్తున్న అభ్యర్థులకు ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**కొండపాక, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** దుద్దెలోని వేణుగోపాల సహిత వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు వైభవంగా జరిగాయి. మంగళవారం స్థాపిత దేవత మూలమంత్ర హవనం నిర్వహించారు. అష్టోత్తర సామూహిక కుంకుమార్చనలు చేశారు. బుధవారం అలివేలుమంగా పద్మావతి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. హవనం, పూర్ణాహుతి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస శర్మ, మంచాల శ్రీనివాస్, చింతకింది రఘు, బాలేశం తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ ఆశ్రమం నుంచి పండరీపురంకు పాదయాత్ర

**మర్కుక్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** మర్కుక్ మండల పరిధిలోని శ్రీ పాండురంగాశ్రమంకు చెందిన వేద పండితుడు అప్పాల భావానందశర్మ ఆశ్రమ భక్తులు లక్కాకుల భానుప్రసాద్‌తో కలిసి గత ఆరు రోజుల క్రితం పండరీపురంకు పాదయాత్రగా బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పండరీపురం సాంప్రదాయంలో భజనలు చేస్తూ 30 నుండి 45 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఆనాడు భావానంద భారతిస్వామి పండరీపూర్‌కు పాదయాత్రగా వెళ్ళి పాండురంగని విగ్రహాలు తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించారని, శ్రీ భావానంద విశ్వనాథ గురుదేవుల ఆధ్యాత్మిక భావాలను ప్రచారం చేయడానికి, 2024లో పాండురంగ ఆశ్రమంలో నిర్వహించే శతకోటి హరేరామ నామ మహా యజ్ఞానికి ప్రచారంగా ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో ఆయా గ్రామాల్లో గల ఆలయాల్లో బసచేస్తూ గ్రామస్తుల ఆతిథ్యాన్ని స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మహాత్మ జ్యోతిబాబు పూలే చిత్రపటానికి నివాళ్ళులర్పిస్తున్న నాయకులు

**గుమ్మడిదల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మహాత్మ జ్యోతిబాబు పూలే జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. కానుకుంట, బొంతపల్లి, దోమడుగు, నల్లపల్లి గ్రామపంచాయతీలలో జ్యోతిబాబు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుమ్మడిదలలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘం నాయకులు తుడం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాబు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల యాదగిరి, నీరుడి రమేష్, గ్యారాల మల్లేష్, నర్సింలు, రవి, గోపాల్, ఆంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## 'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం

**నర్సాపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుల్జారాం పేట్‌లో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సామ్యానాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైనవారికి ఉచితంగా మందులు, అద్దాలు అందజేస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సామ్యానాయక్ తో పాటు ఉప సర్పంచ్ రెడ్యానాయక్, కోఆప్షన్ సభ్యులు రూప్‌సింగ్, వార్డు సభ్యులు. గ్రామపెద్దలు హరిసింగ్, రాములు, రాజు ,ఏఎన్ ఎం నిర్మల, ఆశ వర్కర్ జమున, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

గుమ్మడిదల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: అన్న అనగానే నూనున్నానంటూ జనాల్ల ఒకడై జన హృదయాలలో స్థానం సంపాదించుకున్న గుమ్మడిదలకు చెందిన బీఆర్ఎస్ జిల్లా యువనేత, గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తన సేవా కార్యక్రమాల పరంపరలో ఇటీవల మృతి చెందిన పూడూరి పోచయ్య, బుడగ జంగాల మల్లేష్, తుడం బాలమణి కుటుంబాలకు రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులు యాదవ్, ఎం.డి.గౌస్, మేకల యాదగిరి, కూరగాయల నర్సింలు, ఖాజాబాయ్, నిమ్మ సంతోష్‌రెడ్డి, కొత్త కృష్ణ, శ్రీకాంత్‌చారి, తునికి సుధాకర్, కొత్తపల్లి రమేష్, మద్దటి నర్సింలు, పాదాల మహేష్, ఆందోల్ కృష్ణ, సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాజ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/మిరుదొడ్డి/తొగుట/ కొహెడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి మహాత్మాజ్యోతిరావు పూలే 197 జయంతి వేడుకలను జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన సేవలను కొనియారు. సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో గల జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సర్కిల్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి స్త్రీల విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, బొమ్మల యాదగిరి, ఎండి.ఇమామ్ (అత్తు), గంప మహేందర్‌రావు, ముద్దం లక్ష్మీ. కలిమొద్దీన్, షాబుద్దీన్, మధు, అజ్జుయాదవ్, ముస్తాక్ మున్నా, స్వప్న, వెంకట్, సీతాబాలు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం కార్యాలయంలో...**

జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, నాయకులు కాముని గోపాల స్వామి, రాళ్లబండి శశిధర్, నవీన, అరుణ్‌కుమార్, సంజీవ్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టిపిటిఎఫ్ అధ్వర్యంలో...**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను టిపిటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు తిరుపతిరెడ్డి, జహీర్, మోహియొద్దీన్, సత్యనారాయణ, నరేందర్, శివాజీ, సుధాకర్‌రెడ్డి, రాంచంద్రం, యాదగిరి, నరేష్, శివరాజం, యండి. సలీం పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన సేవలను కొనియాడారు. మిరుదొడ్డి ఎంపిపి కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎంపిపి గజ్జల సాయిలు, ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, ఎంపిడిఓ రాజిరెడ్డి తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తుమ్మల బాలరాజు బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, గొట్టం రాధాకృష్ణ, సిద్ది భూపతి, దిలీప్, గొల్ల రాములు, మద్దెల చంద్రం పాల్గొన్నారు. కాగా అక్బర్‌పేట-భూంపల్లి మండలపరిధిలోని భూంపల్లిలో మహాత్మాజ్యోతిరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంటకయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోయ శ్రీనివాస్, నరేష్, వడ్ల ప్రభాకర్, అయితం శ్రీనివాస్, అబ్బుల బాలాగౌడ్, ఉడిపి రాజు, పంజ చంద్రం, కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

**కొహెడలో...**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆయన జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు, బిఆర్ఎస్‌నాయకులు నరసయ్య, లక్ష్మీనారాయణ, సంపత్, జాన్, లక్ష్మయ్య, శంకర్, మల్లేశం, వెంకట స్వామి, కిషన్, స్వామి, రాజయ్య, రాజమౌళి, జగదీష్, కార్తీక్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో...**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, ఎఎంసి చైర్మన్ కొంరయ్య, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కలీంమొద్దీన్, కంది రాంరెడ్డి, యాదగిరి, స్వామి, ఎల్లారెడ్డి, అరుణ్‌కుమార్, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, చంద్రారెడ్డి, స్వామి, ఎల్లం, నరేందర్‌గౌడ్, అశోక్, వెంకట్‌గౌడ్, బిక్షపతి, బైరారెడ్డి, భాస్కర్‌గౌడ్, అంజనేయులు, వెంకటేష్, గణేష్ పాల్గొన్నారు.

**చిన్నకోడూరు మండలంలో...**

**చిన్నకోడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. చిన్నకోడూరులో పూలే దంపతుల విగ్రహాలకు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రాధాక్రిష్ణశర్మ, మంత్రి ఓఎస్‌డి బాలరాజ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు కీసర పాపయ్య, కాల్వ ఎల్లయ్య, పోచబోయిన శ్రీహరి యాదవ్, తడకమడ్ల శ్రీకాంత్, బబ్బురు గణేష్, బబ్బురు కనకయ్య(ఏసు), కొలను చంద్రయ్య, కొలను రఘు, మన్నె అనంద్ పాల్గొన్నారు.

**చేబర్తిలో...**

**మర్కుక్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):**

మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా మండల పరిధిలోని చేబర్తిలో మంగళవారం మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ అశోక్, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ రాందాస్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులు యాదగిరి, కనకరాజు, చిన్నికృష్ణ, ఉపసర్పంచ్ స్వామి, కార్యదర్శి సిద్దేశ్వర్, వార్డు సభ్యులు బాల్‌నర్సయ్య, కో-ఆప్షన్ సభ్యుడు గుడాల శేఖర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, నర్సింలు, నాయకులు స్వామి, గణేష్, శ్రీకాంత్, దాసు, శ్రీనివాస్, భాస్కర్, నర్సింగరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**తీగుల్ గ్రామంలో...**

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):**

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావుపూలే అని మట్టి మనిషి ఫౌండేషన్‌చైర్మన్ కుడుదుల పరశురాం అన్నారు. జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్, ప్రజాఫ్రంట్ నాయకులు ఈశ్వర్, ఉపాధ్యాయులు రవి, హరికిషన్‌రావు, సంఘం నాయకులు సత్యనారాయణ, అయిలయ్య, ఆంజనేయులు, రమేష్, నరేష్, నవీన్, శివశంకర్, నాగరాజు, సతీష్, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జైభీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మచ్చ గణేష్, జైభీమ్ యూత్ కమిటీ సభ్యులు బాబు తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ మహిళా వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్పవ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత‌శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవీరవిందర్, స్వర్ణలత, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, శ్రీలత, కమిషనర్ సుంకె రాజమల్లయ్య, ఆర్ఐ కృష్ణ, ఎస్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో...**

సమసమాజ నిర్మాణం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదని హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు. మంగళవాకం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**అంబేద్కర్ చౌరస్తాలో...**

బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్పవ్యక్తి మహాత్మ జ్యోతిరావుపూలే అని బిజెపి నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీకామ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం పూలె జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రావు, కౌన్సిలర్ స్వర్ణలత, నాయకులు స్వరూప, కందు కూరి సతీష్, బోనగిరి రవి, సంపత్‌నాయక్, వెంకటేష్, సమ్మయ్య, రాజు పోలోజు రవిందర్, రాంప్రసాద్, కోమటి సత్యనారాయణ, అక్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

అసమానతలు తొలగించేందకు కృషి చేసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావుపూలే అని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలివెట్టి శివయ్య అన్నారు. మంగళవారం పూలే 197వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పున్న లావణ్యసది, జిల్లా మాజీ జాయింట్ కన్వీనర్ వెన్న రాజు, నాయకులు రాజిరెడ్డి, బాలయ్య, భీక్యనాయక్, బురుగు కిష్టస్వామి, బాబు, సాంబరాజు, సింగరి తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మిరుదొడ్డిలో పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం



కోహెడలో పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం



తొగుటలో నివాళులర్పిస్తున్న దృశ్యం



పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం



చేబర్తిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపిపి



తీగుల్‌లో జ్యోతిరావుపూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం



హుస్నాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్...



హుస్నాబాద్‌లో పూలమాల వేస్తున్న ఎంపిపి

## బివిఆర్ఐటి కళాశాలలో జాతీయ మోడల్ ఎక్స్‌పో 2023

**నర్సాపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాతీయ మోడల్ ఎక్స్‌పో 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ నలు మూలల నుండి వివిద కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. 20 మందికి పైగా విద్యార్థులు ఇన్నోవేటివ్ మోడల్స్ ప్రదర్శించారు. ఇందులో మధ్యప్రదేశ్‌కు చెందిన సేజ్ యూనివర్సిటి విద్యార్థులు ప్రదర్శించిన స్మార్ట్ ట్రౌన్ రినివబుల్ ఎనర్జీ మోడల్ కి ప్రథమ బహుమతి లభించింది. సిబిఐటి హైద్రాబాద్ విద్యార్థులకు, విఐటి భీమవరం విద్యార్థులకు ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. ఈ బహుమతుల పొందిన విద్యార్థులకు మేనేజింగ్ డైరక్టర్ ఇన్స్‌స్పెక్టర్స్ బి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతితిగా పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె, హెచ్‌ఓడి డాక్టర్ కృషారావు, మేనేజర్ బాపిరాజు, సివిల్ డిపార్ట్ మెంట్, అధ్యాపకులు, పాల్గొన్నారు.



జాతీయ మోడల్ ఎక్స్‌పో 2023లో బహుమతులు అందుకున్న విద్యార్థులు

## బోరు బావికి విరాళం

జహీరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్‌లోని బీరప్ప స్వామి ఆలయ వద్ద బోరు డ్రిల్ చేయించేందుకు మన్నాపూర్ గ్రామ గొల్ల కురుమ సంఘం సభ్యులు జహీరాబాద్ మండలం ఆనెగుంట గ్రామానికి చెందిన తట్టు విశ్వనాథ్ 65వేల రూపాయలను విరాళంగా అందదచేశారు. మంగళవారం ఎంఆర్ఎస్ కార్మిక సంఘం అధ్యక్షులు హుగ్గెల్లి రాములుకు విరాళాన్ని అందచేశారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ మండల బిఆర్ఎస్ నాయకులు బోడ భాస్కర్, ఆనెగుంట ఎంపిటిసి సభ్యులు తట్టు నారాయణ, కరుమ సంఘం నాయకులు గొల్ల చంద్రన్న, గొల్ల దశరథ్, గొల్ల వెంకట్, గొల్ల బిచ్చన్న, సర్పంచ్‌లు కరణ్‌రాజ్, మహిపాల్, బిఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, రాజు జీర్లపల్లి, అంజి పోలీస్, మెటల్‌కుంట ఉప సర్పంచ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప ఆలయానికి విరాళం అందచేస్తున్న తట్టు విశ్వనాథ్

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బెజ్జంకి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎస్‌సీ 1988-89 బ్యాచ్‌కు చెందిన మిత్రులు తమ తోటి చదువుకున్న బెజ్జంకి, ముత్తన్నపేట, చీలాపూర్ గ్రామాలకు చెందిన పలువురి మిత్రుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగులేవని తెలుసుకొని ప్రతి కుటుంబానికి రూ.10.116 అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో యాగండ్ల రవికుమార్, గాజర్ల శ్రీనివాస్, టి.లక్ష్మణ్, తిరుపతి, తిరుపతిరెడ్డి, మల్లయ్య, సత్తయ్య, రాజశేఖర్, యాదగిరి పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ములుగు, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** మార్కెట్‌యార్డుకు వచ్చే రైతులకు అన్నివిధాలుగా తోడ్పాటు అందించడమే లక్ష్యంగా కమిటీ పనిచేస్తుందని వంటి మామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ పేర్కొన్నారు. మంగళవారం ఏఎంసి చైర్మన్ జహంగీర్, వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డిలు సభ్యులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇదిలాఉండగా మార్కెట్‌యార్డులో హమాలీగా పనిచేసిన పాతూరు గ్రామానికి చెందిన విజయ్ ఇటీవల మరణించడంతో కమిషన్ ఏజెంట్లు, హమాలీ సంఘం, ఏఎంసి కమిటీ తోడ్పాటుతో వారి కుటుంబానికి రూ.లక్షా 10వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సభ్యులు రాందాస్, కృష్ణమూర్తి, బాలయ్య, బాపురెడ్డి, తిరుపతినాయక్, మహాలక్ష్మి, కుమార్‌యాదవ్, ప్రవీణ్‌చారి, బాలమణి, సురేష్, చంద్రశేఖర్‌రెడ్డి, గణేష్, రామకృష్ణరెడ్డి, హంస మహేష్‌యాదవ్, రైతులు, ఖరీదుదారులు, కమీషన్ ఏజెంట్లు, హమామీలు, మార్కెట్ కార్యదర్శి రేవంత్ పాల్గొన్నారు.

## కేసులను నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి

**-మెదక్ డిఎస్‌పి సైదులు**

**కొల్చారం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** న్యాయం కొరకు పోలీసు ఠాణా మెట్లు ఎక్కి ఫిర్యాద చేసిన అందరికి న్యాయం జరిగేలా కేసులను నిష్పక్షపాతంగా విచారం జరపాలని మెదక్ డిఎస్‌పి సైదులు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్లారం పోలీసు ఠాణాను డిఎస్‌పి ఆకస్మికంగా తనిఖీ చేసి ఠాణాలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఠాణాలోని పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ చేపట్టాలని సూచించారు. ఠాణాకు వచ్చే బాధితులతో పోలీసులు స్నేహపూర్వకంగా మర్యాదగా మసులుకోవాలన్నారు. పేకాట, మట్కా, గుట్కాలపై ప్రత్యే నిఘా పెట్టి అసాంఘిక కార్యక్రమాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిళ్లు పెట్రోలింగ్ నిర్వహించాలని, దొంగతనాలకు చెక్ పెట్టాలని డిఎస్‌పి సైదులు సూచించారు.



కొల్చారం పోలీసు ఠాణాను తనిఖీ చేస్తున్న మెదక్ డిఎస్‌పి సైదులు

# అణగారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి మరవలేనిది

## ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

అణగారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని కోరుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల అభివృద్ది కోసం రాజ్యాంగంలో ఆర్టికల్స్ పొందపరచిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దేశంలో, రాష్ట్రాలలో ప్రభుత్వాలు పరిపాలనను సాగిస్తున్నాయని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. 14వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఈ ప్రాంతం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవిందర్, మాల మహానాడు నాయకులు సావుల రాజమౌళి, జాల రవీందర్, దండి లక్ష్మి, బోజు మహేందర్, సావుల శ్రీనివాస్, సంపత్, సంతు, చిన్న, శ్రీను, కొమురయ్య, దేవయ్య పాల్గొన్నారు.



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్



సందేశ్ యాత్రను ప్రారంభిస్తున్న కెవిపిఎస్ నాయకులు

## పూలే అంబేద్కర్ సందేశ్‌యాత్ర ప్రారంభం

**కంది, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ సందేశ్ యాత్ర (బైక్ యాత్ర)ను మంగళవారం కందిలో అంబేద్కర్ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు పి.అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగ రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకై అంబేద్కర్ పూలే సందేశ్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నీతి అయోగ్ పేరుతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లేకుండా చేసిందని ఆరోపించారు. దళిత గిరిజనులకు రక్షణగా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తొలగించేందుకు పూనుకున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌కుమార్,రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, సంఘం నాయకులు మహేష్, బందయ్య, నర్సింలు, రాజేష్, అనిల్, శ్రీధర్, నరేష్, భాస్కర్, శ్యామ్, ప్రభు, పాపయ్య, గణేశ్, జంగయ్య, శివ, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మంత్రి హరీష్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం సంగారెడ్డి పట్టణంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు పాల్గొన్నారు. ముస్లింలు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపుతూ అందరికితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధిని గడపగడకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...ఇఫ్తార్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని నేడు(బుధవారం) రామాయంపేటలో ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరు కానున్నారన్నారు. కావున అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గజ్వేల్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు



యూసుఫొద్దీన్ కు ఖర్జూరా తినిపిస్తున్న గాడిపల్లి భాస్కర్

**గజ్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** మైనార్టీల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని పాతబస్తీలో జామా మజీద్‌లో రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో సిఎం కెసిఆర్ అభివృద్ధి చేశారన్నారు. ముస్లింల కోసం తంజుముల్ మజీద్ సుందరీకరణతో పాటు మజీదులు, షాదిఖానాలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫొద్దీన్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకుడు గాడిపల్లి అనూఫ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్యాణ్‌కార్ శ్రీనివాస్, కల్యాణ్‌కార్ నర్సింగరావు, రాంచంద్రాచారి, జాఫర్‌ఖాన్, హైదర్‌ఎక్బాల్, జలాల్, బాష, రియాజ్, ఖాసీం, నవాజ్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి : జడ్‌పిటిసి రమేష్‌గౌడ్

**వెల్దుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ధాన్యం కొనుగోళ్లు చేస్తుందని జడ్పీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. వెల్దుర్తిలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ధాన్యం కొనుగోళ్లపై రైస్‌మిల్లర్, ఐకెపి, పీఏసీఎస్ సిబ్బందికి వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారుల పాలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఎవో రాజశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట మండలాల వ్యాప్తంగా పీఏసీఎస్ ద్వారా 22 దాన్యం కొనుగోలు కేంద్రాలను, ఐకెపి ద్వారా 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కోతల సమయం ఉన్నందున హార్వేస్టర్‌లను అందుబాటులో రైతులు ఉంచుకోవాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలున్న రైతులు అధికారుల దృష్టికి తీసుకరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, పీఏసీఎస్ సీఈవో సిద్దయ్య, ఐకెపి ఏపిఎం శంకరయ్య, రైస్ మిల్లర్ యజమానులు రమేష్ చందర్ గుప్తా, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న మేయర్ విజయలక్ష్మి

**పాపన్నపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదూర్గ భవాని మాతను హైద్రాబాద్ మేయర్ విజయలక్ష్మి దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మేయర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలోన అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మేయర్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ అధికారులు మేయర్ దంపతులను ఆలయ మర్యాదలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. మేయర్ వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



మేయర్ విజయలక్ష్మి దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రవీణ్‌కుమార్



కంగ్టిలో పూలేకు నివాళులు అర్పిస్తున్న నాయకులు



నాగల్‌గిద్ద తహసీల్ కార్యాలయంలో...



పూలేకు నివాళులర్పిస్తున్న టిపిసిసి నేత నరోత్తం



జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో



గజ్వేల్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మహత్మ జ్యోతిరావు పూలేకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సదాశివపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను బిసి వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి కురుమ సంఘం జిల్లా యువత అధ్యక్షులు కుల్కూరు ప్రవీణ్ కుమార్ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బిసిల అభ్యున్నతికై జ్యోతిరావు పూలే చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు కొల్కూరి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు జావేద్ ఆధ్వర్యంలో మంగళవారం పూలే జయంతి వేడులకను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని టిస్ ఆర్టీసి బస్టాండు వద్ద గల జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తహీసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఆర్ఐ గణేష్, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జయమ్మ, వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు నసీరోద్దిన్, సాతని శ్రీశైలం, విద్యాసాగర్‌రెడ్డి, కోడూరు అంజయ్య, పిపల్లగుండ్ల వీరేశం, రాజు, బిసి సంఘం నాయకులు చిలకపల్లి ప్రకాశ్, అంతయ్య, శ్రీశైలం, సురేష్, సిహెచ్ రాము, సిహెచ్ ఆనంద్ కుమార్, సిహెచ్ ఆదర్శ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కంగ్టిలో...**

**కంగ్టి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం కంగ్టిలో దళిత నాయకుల ఆధ్వర్యంలో ఘనంగాజరుపుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కాలే రాజు, లక్ష్మణ్, దేవదాస్, సుమంత్ రాహుల్, మల్లేష్, అరుణ్, రాజు, సుమంత్ ప్రకాష్, ఇద్దం సాల్మన్ పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద తహసీల్ కార్యాలయంలో...**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని రెవిన్యూ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూలే చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, డిప్యూటీ తహసీల్దార్ శివరామ క్రిష్ణ, ఆర్ఐ హన్మంత్‌రెడ్డి, సిబ్బంది శంకర్‌రెడ్డి, క్రిష్ణ పాల్గొన్నారు.

**జహీరాబాద్ పట్టణంలో...**

**జహీరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. టిపిసిసి నేత వై నరోత్తం పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. పట్టణంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలు సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్న పాలకులు, అదికారులు పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యం మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, మహ్మదన యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, నాయకులు బాల్‌రాజ్, మహ్మద్ షరీఫ్, శ్రీకాంత్, మహ్మద్ అనీఫ్, బోయ శివ, చెంగల్ జైపాల్, సంతోష్ రాథోడ్, సిహెచ్ పాండు, వినోద్ పవార్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

**జహీరాబాద్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతివేడుకలను మంగళవారం పట్టణంలో ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పూలే చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులు, తాలుకా ముదిరాజ్ సంగం అధ్యక్షులు నారాయణ, బరూరు దత్తాత్రిల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో తాలుకా మాజీ కన్వీనర్ అబ్రహం ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. బిఎస్పీ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలు బిఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దరావు ఆధ్వర్యంలో కొనసాగాయి.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ పూలే అడుగుజాడల్లో నడవాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే 196వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహజన సోషలిస్టు పార్టీ జిల్లా కో-ఇన్‌ఛార్జి మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ ముంద్రాలి కృష్ణ, ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఉప్పరిపల్లి నాగభూషణం, మహిళా నాయకురాలు చేబర్తి శ్యామల, గజ్వేల్ మండల ఇన్‌ఛార్జి సల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పైసా బాబు, పల్లిపాటి రాజు, ఎర్రోళ్ళ గంగాధర్, జోగు రవి, మమత, కరుణ పాల్గొన్నారు.

**దళిత సంఘాల ఆధ్వర్యంలో...**

దళితసంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అట్కూరి రాములు, బండారు దేవేందర్‌లు మాట్లాడుతూ స్ఫూర్తి ప్రధాత అయిన మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి జరుపుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కౌన్సిలర్ బొగ్గుల చందు, నాయకులు బొల్లారం ఎల్లయ్య, మన్నె కృష్ణ, సత్యనారాయణ, నర్సింలు, బైరం శివకుమార్, ఎల్లయ్య, మైస స్వామి, నర్సింలు పాల్గొన్నారు.

**దుబ్బాకలో...**

**దుబ్బాక, ఏప్రిల్ 11, ప్రభాతవాత్త:** బడుగు బలహీన వర్గాలకు హక్కులకు మహిళ అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొన్నారు. అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్‌స్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్ ధూలం వెంకట్‌గౌడ్ సాదుల్ల స్వామి, మచ్చ శ్రీనివాస్, సుంకు ప్రవీన్, ఆకుల శ్రీనివాస్ ( మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షుడు), పులిగారి ఎల్లం (టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు), ఆస పెద్దముత్యం (దళితకార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు), కాల్వ నరేష్ (పిఎసిఎస్ వైస్ చైర్మన్),ఇస్తారిగల్ల ఎల్లం (బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు), వివిధ సంఘాల నాయకులు జంగిటి నర్సింలు,పోలిశెట్టి శ్రీనివాస్,గడ్డమీది కిష్టయ్య, సుమను,రెడ్డి, వుదం బాలరాజు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఖాజాపూర్ తండా సర్పంచి జంకుబాయి తెలిపారు. మంగళవారం తండాలోని కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కంటి సమస్యలతో ఎవరూ బాధపడకూడదనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని, దినిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతి, నాయకులు లాలు నాయక్, విజయ, తారాచంద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**-కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్‌కుమార్**

**గజ్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త):** దేవాలయాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని జగదేవ్‌పూర్ మండలం కొండపోచమ్మ దేవాలయ కమిటీ డైరెక్టర్ గోలి సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి తనవంతుగా రూ.11,116 విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల దాహన్ని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు

**దుబ్బాక, ఏప్రిల్ 11, ప్రభాతవాత్త:** దివంగత ఎమ్మెల్యే క్రీస్తు శేషులు శ్రీ సోలిపేట రామలింగా రెడ్డిగారి జ్ఞాపకార్థంతో దుబ్బాక బస్‌స్టాండ్‌లో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు.మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో చలివేంద్ర కేంద్రన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామలింగా రెడ్డి ఆధ్వర్యంలోనే దుబ్బాక అన్ని రగంలో అభివృద్ధి చేందింది అన్నారు.ఆయన నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసమే పటుపడేవారు అన్నారు.ఆయన జ్ఞాపకార్థంతో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు.బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లింగన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుండే సంబంధిత వ్యాధులపై అవగాహన

**మెదక్ రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మానవ శరిరంలో అతి ముఖ్యమైన అవయవం గుండే అని, దానిని రక్షణ ఏర్పాట్లు చేసుకుంటే మనిషి అయుర్దాయం పెరుగుతుందని నారాయణ హృదయాలయ ఆసుపత్రి డాక్టర్లు అన్నారు. మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన గుండే రక్షణ అవగాహన శిబిరంలో స్థానికంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు గుండే రక్షణపై అవగాహన కల్పించారు. గుండే ఆరోగ్య రక్షణ విషయంలో పెంషట్స్ ఫోరం అనే విశిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రికి చెందిన సినియర్ గుండే వ్యాది నిపుణులతో గుండే వ్యాధి గ్రస్తులు,వారి కుటుంబసభ్యులతో సంబాషించడానికి డాక్టర్లు,రోగులు వారి కుటుంబాలను ఒక చోట చేర్చడమే పెషంట్స్ ఫోరం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. మల్లారెడ్డి అసుపత్రి చైర్మన్ డాక్టర్ బద్రారెడ్డి, డాక్టర్ పిసి రెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ చంద్రశేఖర్,పెంటాగౌడ్‌లు పాల్గొన్నారు.

## మైనంపల్లిని కలవడానికి తరలిని యువత

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా మైనంపల్లి సేవా సంస్థ ముందుకు వచ్చి పనులు చేపట్టడంతో మైనంపల్లి రోహిత్‌కు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది. మంగళవారం మదూర్ గ్రామానికి చెందిన యువకులు రోహిత్‌ను భాగ్యనగరంలో కలువడానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నిత్యం మండలం నుండి ఏదో ఒక గ్రామం నుండి రోహిత్‌ను కలువడానికి యువకులు పెద్ద ఎత్తున తరలివెళ్తున్నారు.



మదూర్ నుండి మైనంపల్లి రోహిత్‌ను కలువడానికి వెళ్తున్న యువత

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**నర్సాపూర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మురళీయాదవ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలోనర్సాపూర్ మున్సిఫల్ కౌన్సిలర్ లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజెందర్, ఎరుకలి యాదగిరి, లతరమేశ్‌యాదవ్, బిజెపి నాయకులు నీరుడి చంద్రయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**

నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, మున్సిఫల్ మేనేజర్ మధుసూదన్,నాయకులు దేవాగౌడ్, రాములు సిబ్బంది పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వెపి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. అందరు ఆయన చూపిన బాటలో పయనించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,టిపిసిసి రాష్ట్రటన నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డి, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, నాయకులు రుస్తుంపేట అశోక్, సర్పంచ్ విజయబాస్కర్‌రాజు నాయకులు రాధాకృష్ణగౌడ్, శ్రీశైలంయాదవ్, దేవిసింగ్, ఉదయ్,అజ్మత్, రశీద్,రామాగౌడ్, మల్లేష్‌యాదవ్, ఎస్. నర్సింగరావు, నరేశ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మణిదీప్,యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్, గోవర్దన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

**మునిపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు, రిటైర్డ్ టీచర్ శంకరయ్య ఆధ్వర్యంలో మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. శంకరయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో విద్య అనేది శూద్రులకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. అగ్రవర్ణాల వారు మాత్రమే విద్యను అభ్యసించేవారని, శూద్రులను చిన్నచూపు చూస్తూ విద్యకు దూరం చేసేవారని, మహాత్మా జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని శూద్రులు విద్యవంతులు కావాలి అనే లక్ష్యంతో ఎన్ని అవమానాలు ఎదురైనా కూడా అనేక పాఠశాలలు ప్రారంభించి శూద్రులకు విద్యబోధనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, బిజెపి మండల నాయకులు క్రిష్ణమూర్తి, మల్లేశం యాదవ్, చింత పాండురంగం, మండల యువ మోర్చా అధ్యక్షులు ఉపేందర్, మల్లికార్జునపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు బండారి సాయిలు, అల్లపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు నాగోల్ల వెంకటేశం, తక్కడపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు వీరేశం, బిజెపి అభిమానులు, దళిత సంఘాల నాయకులు మొగులయ్య, చాకలి శంకరయ్య, చాకలి పాపయ్య పాల్గొన్నారు.

## ముగిసిన 10 పరీక్షలు

**పాపన్నపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10లో విద్యను అందుకున్న విద్యార్థులు మండలంలో ఏర్పాటు చేసిన 6 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలకు రాశారు. ఆయా పాఠశాలల్లో 570 మంది విద్యార్థులు విద్యను అందుకోగా మొదటి రోజు 2, రెండవ రోజు నుంచి 1 విద్యార్థి పరీక్షలకు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. 10 పరీక్షలు ప్రశాతంగా ముగియడంలో అటు అధికారులు, ఇటు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాల బయటకు వస్తూ సంతోషాలతో హాయ్ బాయ్ చెపుడూ ఒకిరిని ఒకరు కౌగిలించుకుంటూ ఆనందం పంచుకున్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## సంక్షేమ పథకాల పితామహుడు సిఎం కెసిఆర్

**-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**

**గజ్వేల్, ఏప్రిల్ 11(ప్రభాతవార్త):** రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పితామహుడు సిఎం కెసిఆర్ అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అధ్యక్షతన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేవిధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా కెసిఆర్ మహిళల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, తహసీల్దార్ బాల్‌రాజు, ఆర్ఐ కృష్ణ, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, వంటేరు గోపాల్‌రెడ్డి, బొగ్గుల చందు, రహీం, బబ్బూరి రజితగౌడ్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, శీర్ల శ్యామల మల్లేష్, అత్తెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, కో-ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, గంగిశెట్టి రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, పంబాల శివకుమార్, దుంబాల కిషన్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు ప్రవీణ్, రూబెన్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**న్యాల్‌కల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కల్బేమల్ గ్రామ సర్పంచ్ మహిపాల్ సూచించారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ వైద్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహిపాల్ మాట్లాడుతూ గ్రామంలో ఉచితంగా నిర్వహిస్తున్న కంటి పరీక్షలను చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలను పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీదేవి, ఎంపిహెచ్ఈఓ మల్కాపురం మల్లికార్జున్, నాయకులు బి శంకర్, మరుతిపాటిల్, సత్తార్ మియా, ముఖ్తార్, హాజి మియా, ఆశావర్కర్ కమలమ్మ, సంగీత, అంగన్‌వాడి బాధ్యులు లక్ష్మి పాల్గొన్నారు.

## 15న మున్సిపాలిటీలో రుణ మేళ

**సదాశివపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని మైనార్టీలు మైనార్టీ రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి ఈ నెల 15వ తేదీన రుణమేషళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీ రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న అందరూ ఈ నెల 15న పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యే రుణ మేళా కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని సూచించారు. రుణ మేళాకు హాజరయ్యే ధరఖాస్తు దారులు అన్ని ఒరిజినల్ పత్రాలతో రావాలని, బ్యాంకుల వారిగా మేళాను నిర్వహిస్తారన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దమ్మక్కపల్లికి చెందిన బండి రాజవ్వ సోమవారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ మంగళవారం అ గ్రామ బిఆర్ఎస్ నాయకులతో మృతురాలి కుటుంబ సభ్యులకు రూ॥ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.